# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 163 | విశాఖపట్నం | 15-3-2026 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణరావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 163 | VISAKHAPATNAM | 15-3-2026 SUNDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇన్‌చార్జ్: డి. లావణ్య

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902




2లో

భారత్‌లో సగానికి పైగా కార్లు, బైకులకు బీమా లేదు: కేంద్రం

మీ శరీరంలో తరచూ వాపులు కన్పిస్తున్నాయా?



6లో




5లో

చెరువుల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు?

# గృహ వినియోగానికి కొరత లేదు

## గ్యాస్ సరఫరాపై మంత్రులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి, పతాకం న్యూస్:** గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రులకు దిశా నిర్దేశం చేశారు. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు సివిల్ సప్లై భవన్‌లో భేటీ అయ్యారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లా డారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొం దించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్న చర్చించారు. దీనిలో పౌరసర





ఫరాల శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. కేంద్రంతో సమన్వయం చేసు కుంటూ రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్త కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చిం చారు. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్ని ఆందోళనకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే అంశంపైనా ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఈనెల 12 నాటికి ఎల్పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులు ఉంది. ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు వివరించారు.

# గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న పవన్





**పాడేరు, పతాకం న్యూస్:** 'ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. మీ కష్టాలు వినేందుకే వచ్చా' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజనులకు స్పష్టం చేశారు. అల్లూరి జిల్లాలో శనివారం గిరిజనుల మధ్యే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పవన్ నిర్వహించారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారుల పరిశీలనకు పాడేరు మండలం నందిగరువు గిరిజన గ్రామానికి వచ్చిన ఆయన దారి పొడవునా గిరిపుత్రులతో మమేకమయ్యారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి ప్రజల మధ్యలోనే నిర్వహించాలని నిర్ణయించిన అధినేత పవన్‌కల్యాణ్ ఈ క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసు కునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. మున్నుందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన పయనమైన పవన్‌కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తరువాయి 2వ పేజీలో)



## శంఖవరంలో పులి కలకలం

2లో



## కారు-ఆటో ఢీ.. ఇద్దరు కూలీల మృతి

2లో

## గ్యాస్ సరఫరాపై వదంతులు

# నమ్మొద్దు: అనిత



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యా ప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుండటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తు న్నారని వెల్లడించారు. ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోం మంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. శనివారం ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నేపథ్యంలో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు.

## సస్పెండ్ చేయవలసింది డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను కాదు..

# అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణిని సస్పెండ్ చేయాలి

- ఐదు సంవత్సరాలు నుండి కాకినాడ ఔషధ నియంత్రణ శాఖలో కదలని కుర్చీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణి
- కాకినాడ ఔషధ నియంత్రణ శాఖలో కొత్త మలుపు
- మెడికల్ అసోసియేషన్ రోడ్డు మీద కొచ్చి ధర్నా చేయడానికి ముఖ్యకారకులు అసిస్టెంట్ డైరెక్టర్ రే
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ వ్యవహారంలో కొత్త మలుపు
- అసలు సస్పెండ్ చేయవలసింది అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణిని!
- అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణికి షాకాజ్ నోటీస్ ఇచ్చినట్టు సమాచారం!
- ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన కాకినాడ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణి వ్యవహారం!!!
- లైసెన్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్‌రే
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేసిన తర్వాత ఒక షాపు సస్పెండ్ చేయాలంటే అసిస్టెంట్ డైరెక్టర్ సిగ్నేచర్ తప్పనిసరి
- షాపులు తనిఖీలకు వెళ్ళాలన్నా అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణికి చెప్పకుండా వెళ్ళడానికి లేదు





- ప్రతి ఆరు నెలలకు ఒకసారి ముడుపులు తీసుకున్నట్టు సమాచారం!!
- కింది స్థాయి అధికారులను సస్పెండ్ చేయడం కాదు ప్రభుత్వం... అసలు అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణిని చేయాలి !!

భయంకరమైన నిజాలు,కాకినాడ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణి వ్యవహారాలు, ఐదు సంవత్సరాల నుండి నాగమణి గుప్పిట్లో మెడికల్ అసోసియేషన్ రేపటి సంచికలో

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ఏకపక్ష చర్య!

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) కేంద్ర ధర్మకర్తల మండలి (సిబిటి) ఉద్యోగుల పింఛను పథకం (ఇపిఎస్) 1995 స్థానంలో ఇపిఎస్ (2026)కు ఆమోదం తెలిపిన తీరు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి ఏకపక్ష చర్య కారణంగా కేంద్ర ప్రభుత్వ పారదర్శకత కూడా ప్రశ్నార్థకం అవుతోంది. కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్న సుమారు 5.4 కోట్ల మంది సభ్యులు (ఉద్యోగులు), 82 లక్షల మంది పింఛనుదార్లను ఈ నిర్ణయం తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇపిఎస్, ఉద్యోగుల భవిష్య నిధి మరియు డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకాలు సామాజిక భద్రత కోడ్ (2020)కి సహజ పరిణామంగా రూపొందించబడినప్పటికీ ఇది 2025 నవంబర్ లో ఇతర మూడు కోడ్లతో పాటు అకస్మాత్తుగా నోటిఫై చేయబడింది. ప్రభుత్వం లేదా కార్మిక మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకు కొత్త పథకాల గురించి ఎటువంటి సంకేతం, సమాచారం ఇవ్వలేదు. అధికారులు లబ్ధిదారులతో ఏ విధమైన సంప్రదింపులు జరపలేదు. ఏ ఇతర పథకం కంటే ఎక్కువగా ఇపిఎస్ 1995 గత దశాబ్ద కాలంగా భారత సర్వోన్నత న్యాయస్థానంతో సహా వివిధ న్యాయస్థానాలలో విచారణల కారణంగా మీడియాలో ప్రముఖ స్థానం ఆక్రమించింది కూడా! అయినా ప్రభుత్వం ఏకపక్షంగా ఇటువంటి చర్యలకు పాల్పడడం తగదు.

గత 12 సంవత్సరాలుగా, అంటే నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఈ పథకంలోని వివిధ అంశాలు ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా మార్చబడ్డాయి. ఉదాహరణకు పెన్షన్ పథకం యొక్క విస్తృతిని ప్రారంభంలో ఉద్దేశించిన విధంగా సార్వత్రిక కవరేజీని అందించడానికి బదులుగా నెలకు రూ. 15,000 వరకు సంపాదించే వారికి పరిమితం చేయడం చాలా ముఖ్యమైన మార్పు. పెన్షన్ పొందే జీతం గణన చివరి 12 నెలల సగటు నుండి 60 నెలలకు మార్చబడింది. దీనివలన చెల్లించవలసిన పెన్షన్ మొత్తం గణనీయంగా తగ్గిపోయింది. 2014 సెప్టెంబర్ 1న అమలులోకి వచ్చిన సవరించిన పథకం నుండి ఒక సంవత్సరంలోపు ఎంపికను ఉపయోగించుకున్న వారికి అధిక పెన్షన్‌పై అనియంత్రిత ఎంపిక పరిమితం చేయబడింది. అయితే, 2022లో సుప్రీంకోర్టు జోక్యంతో 2014 తర్వాత రిటైర్ అయిన వారికి ప్రత్యేక కేసుగా అధిక పెన్షన్ ఎంపిక అవకాశం కల్పించారు. కానీ 2014కి ముందు రిటైర్ అయిన వారు ఇబ్బందుల్లో పడ్డారు. ఇపిఎఫ్ఓ నిర్దేశించిన అవాస్తవిక పరిస్థితుల వల్ల వారిలో చాలామంది అధిక పెన్షన్‌కు అనర్హులయ్యారు. పింఛనుదార్లకు ఈ పన్నెండేళ్ల పాలనలో కలిగిన మరో తీవ్ర నష్టం ఇది. సిబిటి ఆమోదించిన కొత్త పెన్షన్ పథకంలో ఎంపిక చేసుకోవడానికి అవకాశం ఇస్తున్న నిబంధనను తొలగించారు. అది చట్టపరమైన వివరణను ప్రతిబింబిం చేదిగా లేదని సాకు చెబుతున్నారు. అంతేకాకుండా పిఎఫ్ కంట్రిబ్యూషన్ చెల్లించేందుకు వేతన పరిమితి రూ. 15,000 కన్నా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సవరణ తీసుకొస్తుందని ఇప్పటివరకూ ప్రచారం జరుగుతోంది. కానీ ఆ దిశగా ఏ ప్రకటనా రాలేదు. కేంద్ర ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నవారు తీవ్ర నిరాశకు గురయ్యారు. వేతన పరిమితి మరియు కనీస పెన్షన్ రూ. 1,000 -- ఈ రెండు అంశాలూ 11 సంవత్సరాల క్రితం నిర్ణయించినవి. ఇపిఎఫ్ఓ మొత్తం విధానం పరిశీలిస్తే లబ్ధిదార్లకు చెల్లించవలసిన పెన్షన్ తగ్గించడమే దాని ఏకైక లక్ష్యంగా వున్నట్టు కనిపిస్తోంది. ఎక్కువగా ప్రభుత్వ నిధులు మరియు యజమానుల నుండి, అలాగే స్వచ్ఛందంగా కంట్రిబ్యూషన్ చెల్లించే ఉద్యోగుల నుండి వచ్చే మొత్తాలతో ఇపిఎఫ్ఓ పెన్షన్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలదు. కేంద్ర ప్రభుత్వం, ఇపిఎఫ్ఓ ల నుండి ఆశించేది సానుకూల దక్పథం అదేవిధంగా పింఛనుదార్లు, కంట్రిబ్యూషన్ చెల్లించే ఉద్యోగుల పట్ల సానుభూతి. అంతేతప్ప ఇలా చట్టాలు, నిబంధనలు, విధానాల మార్పు కోట్లాది మంది సభ్యులు మరియు లక్షలాది మంది పింఛనుదారులు కోరుకున్న ఫలితాలను ఇవ్వబోవు. అహరహం శ్రమ చేసే కష్టజీవుల ఉసురు పోసుకునే సర్కార్లు మనలేవు. శ్రామికులు సంఘటితమై పోరాడితే పాలకులు శంకరగిరి మాన్యాలు పట్టాల్సివుంటుందని గుర్తెరగాలి.

## భారత్‌లో సగానికి పైగా కార్లు, బైకులకు బీమా లేదు: కేంద్రం



**అమరావతి, పతాకం న్యూస్:** దేశంలో సుమారు 50 శాతం కార్లు, బైక్‌లకు ఇన్సూరెన్స్ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దాదాపు 44 శాతం వాహనాలు చెల్లుబాటు అయ్యే బీమా లేకుండా రోడ్లపై తిరుగుతున్నాయని పేర్కొంది. రాజ్యసభలో బీమా లేని ప్రమాద పరిహారంపై కేఆర్.సురేశ్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మార్చి 6 నాటికి వాహన్ డేటాబేస్‌లో పొందుపరిచిన యాక్టివ్ వాహనాల జాబితా ఆధారంగా ఈ గణాంకాలు రూపొందించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ధ్రువీకరించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అనేక సూచనలిచ్చింది. ఈ సంఖ్యను మెరుగుపరచేందుకు కఠినమైన నియమాలను అవలంబించడం సహా ప్రజావగాహన చర్యలు చేపట్టాలని కోరింది. అంతేకాకుండా.. మెరుగైన సౌకర్యాల కోసం డిజిటల్ ధ్రువీకరణ లాంటి సాంకేతిక సాధనాలను స్వీకరించాలంది. అయితే దీని అమలుకు ప్రాథమిక బాధ్యత రాష్ట్ర అధికారులపైనే ఉంటుంది. మోటార్ వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 146 కింద తప్పనిసరిగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి. ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను నడిపితే మొదటిసారి రూ.2,000; ఆపై రూ.4,000 జరిమానా లేదా 3 నెలల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. పైగా బీమాలేని వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు ఎలాంటి థర్డ్ పార్టీ కవరేజ్ వర్తించదు.

**బీమా లేకపోతే పరిణామాలివే:** ట్రాఫిక్ పోలీసులు భారీ జరిమానాలు విధిస్తారు. అవసరమైతే వాహనాన్ని సీజ్ చేసే అవకాశముంది. ప్రమాదం జరిగితే వాహన యజమాని సొంతంగా బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. బీమా గడువు ముగిసిన తర్వాత రెన్యూవల్ చేసుకోవడం కష్టం. కాబట్టి నిర్దిష్ట గడువులోపే రెన్యూవల్ చేసుకోవాలి. భవిష్యత్తులో బీమా లేని వాహనాలపై జరిమానాలు పెంచాలని, మొదటిసారి దొరికితే ప్రీమియంకు 3 రెట్లు, రెండోసారి 5 రెట్లు వసూలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం.

## 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి: నారాయణ




**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు వాడీవేడిగా సాగాయి. తుళ్లూరు మండలం అనంతవరం, నెక్కల్లులో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ సభలలో రైతులు తమ సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. అనంతవరంలో గత కొంతకాలంగా గ్రామకంఠం సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కంఠం సమస్యలపై కమిటీ వేశామని నివేదిక రాగానే రైతులకు న్యాయం చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. "గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పనులు ప్రారంభించిన 6 నెలల్లో పూర్తి చేస్తాం. అండర్ గ్రౌండ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తాం. రాజధాని నిర్మాణంలో ప్రస్తుతం 30 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ సంవత్సరం జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి చేస్తాం. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయి." – అని నారాయణ తెలిపారు. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానికి వచ్చే రహదారులను ఆరు నెలల్లోగా రహదారి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. తుళ్లూరు నుంచి తాడికొండ వరకూ ఉన్న రోడ్డును ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. తాడికొండ నుంచి రాయపూడి రోడ్డు చాలా అధ్వానంగా ఉందన్నారు. రాజధానిలో జోరుగా పనులు సాగుతుండటంతో భారీ వాహనాల వల్ల రోడ్డు దెబ్బ తింటున్నాయని మంత్రి నారాయణ చెప్పారు. రోడ్డు నిర్మాణానికి ఆర్? అండ్ బీ శాఖ ఇప్పటికే టెండర్లు పూర్తి చేసిందని వివరించారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి ఆర్? అండ్ బీ శాఖ టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఆరు నెలల్లోగా రహదారి అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.

## బీఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు?: లక్ష్మీపార్వతి



**అమరావతి, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వంపై వైసీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ... అలాంటి వ్యక్తులను పవిత్రమైన పదవుల్లో ఎలా నియమిస్తారని లక్ష్మీపార్వతి ప్రశ్నించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. దేవుడితో ఆడుకోవడం సరికాదని, మహిళలకు అన్యాయం చేసిన వారికి చరిత్రలో ఎలాంటి గతి పట్టిందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. చంద్రబాబు తన రాజకీయ లబ్ధి కోసం మహిళలను అడ్డం పెట్టుకుంటున్నారని, ఇప్పుడు మేకతోలు కప్పుకుని మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత పూర్తిగా గాలికి వదిలేశారని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని లక్ష్మీపార్వతి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రస్తుతం 'అత్యాచారాల ఆంధ్రప్రదేశ్'గా మారిపోయిందన్నారు.

## కారు–ఆటో ఢీ.. ఇద్దరు కూలీల మృతి





**నెల్లూరు, పతాకం న్యూస్:** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండల పరిధిలో శనివారం ఘోర రోడ్డు ప్ర మాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై మోచర్ల–వీరేపల్లి గ్రామాల మధ్య అతివేగంతో వచ్చిన కారు, ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక వీరేపల్లి ఎస్టీ కాలనీకి చెందిన కూలీలు కట్టెలు కొట్టే పని కోసం ఆటోలో కావలి మండలానికి బయలుదేరారు. అదే సమయంలో ఒంగోలు నుంచి నెల్లూరు వైపు అతివేగంతో వెళ్తున్న కారు.. మోచర్ల సమీపంలో ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆటోలోని వారు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, క్షతగాత్రులను 108 వాహనంలో కావలి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. మిగిలిన ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## శంఖవరంలో పులి కలకలం



**కాకినాడ, పతాకం న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలంలో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంత పరిసరాల్లో తిరుగుతున్న పులి, ఇప్పుడు జనావాసాలకు సమీపంలోకి రావడంతో స్థానిక ప్రజలు, రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. జి.కొత్తపల్లికి చెందిన చిన సత్తిబాబు అనే రైతుకు చెందిన ఆవుపై పులి దాడి చేసి చంపేసింది. ఆవు కళేబరాన్ని పొలాల్లోకి లాక్కెళ్లినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అక్కడ పులి అడుగుజాడలు, ఆవును లాక్కెళ్లిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని అధికారులు ధృవీకరించారు. ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. పులి పట్టుబడే వరకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా తోటల్లోకి లేదా నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. పులి ఆపరేషన్‌లో అధికారులకు సహకరించాలని కోరారు.

## పార్లమెంటు లోపల, వెలుపల ప్రతిపక్షాల ఆందోళన

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశవ్యాప్తంగా ఎల్‌పిజి కొరత కారణంగా ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడంలో వైఫల్యంపై కేంద్రప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. పార్లమెంటు లోపల, వెలుపల పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాయి. సభా కార్యకలాపాలు ప్రారంభమైన తరువాత కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రధానమంత్రి, పెట్రోలియం మంత్రి సమాధానం చెప్పాలని సభ్యులు డిమాండ్ చేశారు. దేశం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ప్రధాని పార్లమెంటు నుంచి పారిపోతున్నారని సభ్యులు విమర్శించారు.

## యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్: మోడీ



**అస్సాం:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్–మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. 'ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందాన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న పవన్

పార్టీ నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. నందిగరువు జంక్షన్, రోడ్డు, తాగునీటి గురించి స్థానికులు మాట్లాడారు, పిల్లలకు బ్యాగులు అందజేశారు. గిరిజనుల తాగునీటి వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అల్లూరి జిల్లా నందిగరువులో పార్టీ పతాకాన్ని పవన్? ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారుల థింసా నృత్యాన్ని పవన్‌కల్యాణ్ ఆస్వాదించారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. "గత ప్రభుత్వం కనీసం సమస్యలు కూడా విన్న పరిస్థితులు లేవు. మీరెవరూ నన్ను కలిసి రోడ్లు వేయాలని కోరలేదు. మీ కష్టాలు చూసే రహదారుల నిర్మాణానికి ఉపక్రమించా. సరైన రహదారి లేకుండా ఇబ్బంది పడుతుంటే చూసి తట్టుకోలేకపోయా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. ప్రజల కష్టాలు విని పరిష్కరించేందుకు మీ ముందుకొచ్చా". –అని పవన్‌కల్యాణ్ తెలియజేశారు.

# ఇరాన్‌పై దాడిని ఖండించండి : సిఐటియు




**అచ్యుతాపురం, పతాకం న్యూస్:** అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రజలంతా వ్యతిరేకించాలని అచ్యుతాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో యుద్ధ వ్యతిరేక ర్యాలీ ,నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మాట్లాడుతూ ఇరాన్‌పై ట్రంప్ చేస్తున్న దాడులు అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారని ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికాల సామ్రాజ్యవాద దాడిని ఖండించని కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్ర దేశం. మనకు అవసరమైన ముడి చమురులో అత్యధిక ఈ దేశం నుండి సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించకపోవడం అన్యాయం అని యుద్ధం వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగా ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు కు తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు, వెంటనే యుద్ధాన్ని ఆపాలని యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బి జె పి ప్రభుత్వం పెంచిందని, మనదేశంలో హోటల్స్ సంక్షోభంలో చిక్కుకున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచగా, క్షేత్రస్థాయిలో విచ్చలవిడిగా జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్ తో హోటల్ యజమానులు దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చిన్న హోటల్ రోడ్డు పక్కన బళ్ళు పై వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు ఈ యుద్ధం అవకాశం ఇస్తుందని అన్నారు. చమురు నిక్షేపాల కోసం అమెరికా పన్నుతున్న కుట్రలను ప్రపంచ దేశాల్లో వ్యతిరేకిస్తున్నాయని, దేశంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం మౌనం వహించి పరోక్షంగా ఇజ్రాయిల్ కు సహకరిస్తోందన్నారు. యుద్ధంలో అమెరికా ఇరాన్ లో ఆసుపత్రులు, పాఠశాలలపై బాంబుల వర్షంతో పసిపిల్లల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఐ ఎఫ్ ఆర్ కి వచ్చి వెనక్కి వెళ్తున్న నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది ఇరాన్ సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్య గావించింది అని అన్నారు. మోదీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారే చర్యలు విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సత్యనారాయణ, శంకరు తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డులో జనసేన ఆవిర్భావ వేడుకల కోలాహలం!



**మల్కాపురం, పతాకం న్యూస్:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం 58వ వార్డు పారిశ్రామిక ప్రాంతంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసంద్రం మధ్య అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను సగర్వంగా ఆవిష్కరించి, సేవా దృక్పథంతో పేద ప్రజలకు పచ్చకాయల పంపిణీ చేపట్టారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా "ప్లాస్టిక్ రహిత సమాజం" కోసం పిలుపునిస్తూ, సుమారు 1000 క్లాత్ బ్యాగులను పంపిణీ చేసి ప్రజల్లో సరికొత్త చైతన్యం నింపారు. ఈ మహత్తర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అంగా ప్రశాంతి నియోజకవర్గ సీనియర్ నాయకులు పీలారామకృష్ణ మరియు కార్యక్రమ నిర్వాహకులు, 58వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు ముప్పిన ధర్మేంద్ర తమ శ్రేణులతో కలిసి పాల్గొని, జనసేన ఆశయాలను చాటిచెప్పారు. మన సేన – మన గళం!కి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 6.30 గంటల ప్రాంతంలో మృతిచెందారు. మృతుడికి భార్య నిరోషా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## జీవీఎంసీ అభివృద్ధి పనులకు ఆమోదం



**అమరావతి, పతాకం న్యూస్:** జీవీఎంసీ స్థాయీ సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని మేయర్, స్థాయీ సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థాయా సంఘ సభ్యులు, జివిఎంసి అధికారులతో కలిసి స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్థాయీ సంఘం సమావేశంలో ప్రధాన ఎజెండాలో 193 అంశాలు, 101 టేబుల్ అజెండా అంశాలతో పాటు మొత్తం 294 అంశాలు పొందుపరినట్లు వివరించారు. టేబుల్ అజెండాలో 101 అంశాలలో ఒక అంశం వాయిదా వేయగా మిగిలినవి ఆమోదించడం జరిగిందని మొత్తంగా 294 అంశాలలో 293 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని చెప్పారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా తాను పదవిని చేపట్టిన నుండి విశాఖ నగర అభివృద్ధి దిశగా, అన్ని వార్డులలో ప్రజలకు మౌలిక వసతులు, రోడ్లు, కాలువలు, ఫుట్ పాతులు నిర్మాణాలు, మరమ్మత్తులు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సహకరించిన జివిఎంసి కమిషనర్లకు, అధికారులకు, ఇంజినీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిల్ కాలం ముగిసిన తర్వాత కూడా వార్డులలో ప్రజల సమస్యలపై సభ్యులు సమర్పించే వినతులను పరిగణనలోనికి తీసుకొని జివిఎంసి అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్‌వి.నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, కార్యదర్శి బివి.రమణ, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 33 కిలోల గంజాయి పట్టివేత

**కొయ్యూరు, పతాకం న్యూస్:** ఒడిశాలో కొనుగోలు చేసి కడపకు రవాణా చేస్తున్న 33 కిలోల గంజాయితో నలుగురిని అరెస్టు చేసినట్టు కొయ్యూరు సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్ల మీదుగా చీడిపల్లి కూడలి నుంచి గంజాయి రవాణా జరుగుతున్నట్టు కొయ్యూరు ఎస్ఐ కిశోర్‌వర్మకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ తన సిబ్బందితో చీడిపాలెం కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో ఆటోతోపాటు ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తులు పోలీసులను గుర్తించి వాహనాలను వెనక్కి తిప్పి పరారయ్యే ప్రయత్నం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకొని తనిఖీ చేశారు. ఆటోలో రెండు గోనె సంచులలో గంజాయిని గుర్తించారు. వారిని విచారించగా ఒడిశా నుంచి కడప తరలిస్తున్నట్టు తెలిపారు.

## సక్రమంగా పనిచేయని సర్వర్లు..
## గ్యాస్ ఏజెన్సీలకు వినియోగదారుల పరుగులు




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జిల్లాలో వంట గ్యాస్ కొరత అలజడి సృష్టిస్తోంది. కృత్రిమ కొరత అధికమవుతోంది. గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. మరోవైపు బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో సిలిండర్ రూ.1,500కు అమ్ముడవుతోంది. అధికారులు దాడులు చేస్తున్నా ఎవరూ వెనక్కి తగ్గడం లేదు. గృహ వినియోగదారులకు అవసరమైన గ్యాస్‌కు ఎటువంటి ఇబ్బందులు లేవని, ఉండబోవని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. అయినా చాలామంది ఆందోళన చెందుతూ ముందుజాగ్రత్తతో సిలిండర్ బుక్ చేసుకుంటున్నారు. దాంతో గ్యాస్ కంపెనీల సర్వర్లు మొరాయిస్తున్నాయి. బుకింగ్‌లు ఆగిపోతున్నాయి. ఇంతకు ముందు ఈ పరిస్థితి లేదు. అవసరమైనప్పుడే సిలిండర్ బుక్ చేసుకునేవారు. ఇప్పుడు యుద్ధం నేపథ్యంలో ఎందుకైనా మంచిదని ప్రతి ఒక్కరూ సిలిండర్ బుక్ చేస్తున్నారు. ప్రభుత్వం నగరాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు సిలిండర్ బుకింగ్‌కు గడువు విధించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ గందరగోళంలో అత్యవసరమైన వారికి కూడా గ్యాస్ బుకింగ్ కావడం లేదు. దాంతో కొందరు గ్యాస్ బుక్, సిలిండర్ పట్టుకొని ఏకంగా ఏజెన్సీల వద్దకే వెళ్లిపోతున్నారు. అక్కడ క్యూ కట్టి పేర్లు నమోదు చేసుకుంటున్నారు. గతంలో బుక్ చేసిన 48 గంటల్లోనే సిలిండర్ డెలివరీ ఇచ్చేవారు. ఇప్పుడు కనీసం ఐదు రోజులు పడుతుందని చెబుతున్నారు. గ్యాస్ బాయ్ తేవడం ఆలస్యం అవుతుందని, వినియోగదారులు వస్తే వెంటనే తీసుకువెళ్లిపోవచ్చునని డీలర్లు చెబుతున్నారు. ఈ సమస్య ఎక్కువగా ఇండేన్, భారత్ గ్యాస్ కంపెనీల ఏజెన్సీల వద్దే కనిపిస్తోంది. హోటళ్లకు, వ్యాపారాలకు వాణిజ్య సిలిండర్ల సరఫరా ఆగిపోవడంతో వారంతా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొందరైతే వ్యాపారాలు మూసేస్తున్నారు. దసపల్లా హోటల్ యాజమాన్యం అయితే ఎందుకైనా మంచిదని ఒక లారీలతో కట్టెలు తెప్పించుకుంది. సాంబారు, మటన్, చికెన్ వంటి నాన్‌వెజ్ వంటకాలను కట్టెల పొయ్యిలపై చేస్తారని తెలిసింది. చిన్న హోటళ్లు గ్యాస్ బాయ్‌ల వద్ద డొమెస్టిక్ సిలిండర్లు ఒక్కొక్కటి రూ.1,500కు బ్లాకులో కొని వ్యాపారాలు నడుపుతున్నారు. గిట్టుబాటు కాకపోయినా తప్పడం లేదని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. చినగదిలి, ఎంవీపీ కాలనీ, సీతమ్మధార, కప్పరాడ, గాజువాక ఇలా అన్ని ప్రాంతాల్లోని విద్యార్థుల హాస్టళ్లలో గ్యాస్‌పైనే వంటలు చేస్తున్నారు. సింహాచలం గురుకులంలో ఎందుకైనా మంచిదని కట్టెలు సిద్ధం చేసుకున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు గ్యాస్ బాయ్‌లు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాకులో రూ.500 లాభానికి అమ్ముకుంటున్నారు. 14.2 కిలోల సిలిండర్ రూ.960 పడుతుండగా, దానిని రూ.1,500కు విక్రయిస్తున్నారు. ఈ యావలో పడి రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన డెలివరీలను ఆలస్యం చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖాధికారులు శుక్రవారం కూడా సోదాలు చేసి నగరంలో 24 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకున్నారు. అదేవిధంగా గాజువాకలో మరో 17 సిలిండర్లు పట్టుకున్నారు. ఈ సోదాలు కొనసాగిస్తామని, బ్లాకులో విక్రయిస్తే కేసులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## అరకులోయలో హోటళ్లు మూత




**అరకులోయ, పతాకం న్యూస్:** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం వంట గ్యాస్‌పై పడింది. దీంతో కమర్షియల్ గ్యాస్ లభించక హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు వంటి దుకాణాలు మూత పడుతున్నాయి. పర్యాటక ప్రాంతమైన అరకులోయలో గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు మూతపడ్డాయి. గ్యాస్ వ్యాన్ వస్తున్నప్పటికీ కమర్షియల్ సిలిండర్లు రాకపోవడం, ఇళ్లకు వినియోగించే సిలిండర్లు కూడా పూర్తి స్థాయిలో రాకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వాస్తవానికి టూరిజం రిసార్ట్స్‌కు చెందిన రెస్టారెంట్లు అన్నీ కమర్షియల్ గ్యాస్‌పైనే ఆధార పడి ఉన్నాయి. ప్రస్తుతం ఈ రెస్టారెంట్లో కూడా మరో మూడు రోజులు సరిపడే గ్యాస్ ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. తర్వాత మా పరిస్థితి ఏమిటోనని వారు ఆందోళన చెందుతున్నారు. హోటళ్ల ఆహారంపై ఆధార పడేవారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

## విజయవంతంగా 'ఫ్రీ షాప్ వైజాగ్' కార్యక్రమం






**మల్కాపురం, పతాకం న్యూస్:** విశాఖపట్నం నగరంలోని మల్కాపురం ఏకేసీ కాలనీలో శనివారం ఫ్రెండ్స్ మీట్ సొసైటీ వారు నిర్వహించిన "ఫ్రీ షాప్ వైజాగ్" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి బట్టలు మరియు ఇతర అవసరమైన వస్తువులను ఉచితంగా అందించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమకు అవసరమైన వస్తువులను గౌరవంగా, ఎలాంటి సంకోచం లేకుండా తీసుకునే విధంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, పురుషులు కలిపి సుమారు 1000 మందికి పై గా పాల్గొని ఫ్రీ షాప్ ద్వారా అందించిన వస్తువులను పొందారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి గుండపు నాగేశ్వరరావు (40వ వార్డు కార్పొరేటర్, జి.వి.ఎం.సి., విశాఖపట్నం) హాజరై నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, అవసరంలో ఉన్న వారికి సహాయంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ మీట్ సొసైటీ వ్యవస్థాపకులు విజయ్ మరియు నీరజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ You & Us together can change the World అని తెలిపారు. ఫ్రెండ్స్ మీట్ సొసైటీ వారు ఇంకా మాట్లాడుతూ, విశాఖపట్నం సమాజం బలపడాలి, పరస్పర సహకారం పెరగాలి అనే ఆకాంక్షతోనే ఫ్రీ షాప్‌ను ప్రారంభించామని తెలిపారు. అవసరమైన వారు ఎలాంటి సంకోచం లేకుండా తమకు అవసరమైన వస్తువులను పొందే స్థలం ఏర్పరచాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి వ్యక్తి పరిస్థితి ఏదైనా సరే గౌరవంగా జీవించే హక్కు ఉందనే భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని 25 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అనేక మంది మద్దతుదారులు మరియు స్థానిక ప్రజలు సహకరించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తరించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.8 లక్షల మంజూరు



**పరవాడ, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన వెన్నెలపాలెం గ్రామంలో దోబీఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ నాయకులు పైల సత్యనారాయణ, వెన్నెల అయ్యబాబు, వెన్నెల సూరిబాబు, మాసవరపు దేముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులు పైల రేగారావు, యలమంచిలి వెంకటరావు, మాసవరపు ముత్యాల నాయుడు, బండారు నాయుడు, గబాల సన్యాసిరావు, పైల సన్యాసిరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ రజకులు, పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దోబీఘాట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం కోసం కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, సర్పంచ్ వెన్నెల అప్పారావు, గ్రామ జనసేన నాయకులకు అలాగే నిధులు మంజూరు చేసిన ఎన్టీపీసీ సింహాద్రి యాజమాన్యానికి గ్రామ పెద్దలు, ప్రజలు, రజకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బుక్ చేసిన 72 గంటల్లో సిలిండర్ డెలివరీ: జేసీ

**అనకాపల్లి, పతాకం న్యూస్:** వినియోగదారులు రీఫిల్ బుక్ చేసిన 72 గంటల్లో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని, ఈ మేరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అయ్యేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ స్పష్టం చేశారు. ఉదయం తన చాంబర్‌లో తహశీల్దార్లు, ఎల్‌పీజీ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిల్వలు, ధర విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్టాక్ వివరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత ఏర్పడుతుందేమోనని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద సేల్స్ ఆఫీసర్, స్థానిక తహశీల్దార్ల ఫోన్ల నంబర్లను ప్రజలకు అందుబాటులో వుంచాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఓటీపీ లేకుండా గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయొద్దని స్పష్టం చేశారు. గృహవినియోగ గ్యాస్ సిలిండర్లను వేరే అవసరాలకు మళ్లించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్సును రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో కేవీఎల్‌ఎన్ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చింతపండు ధర పెంపు



**పార్వతీపురం, పతాకం న్యూస్:** గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారు సేకరించే చింతపండు ధరను పెంచుతూ ఆదేశాలు జారీచేసింది. కిలో రూ.45గా నిర్ణయిస్తూ ఉత్తర్వులిచ్చింది. గత కొంతకాలంగా చింతపండుకు మద్దతు ధర లేక గిరిజన రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఏటా కిలో ధర రూ.32 నుంచి రూ.36 మధ్య ఉండడంతో వారికి గిట్టుబాటు కావడం లేదు. వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కడం లేదు. ధరను పెంచాలని కొన్నాళ్లుగా వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ సమస్యను పరిగణనలోకి తీసుకున్న ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి ఇటీవల గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కె.శ్రావణ్ కుమార్ కూడా ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కిలో చింతపండు ధర రూ. 45కు పెంచుతూ జీసీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పిక్క తీసిన చింతపండు కిలో ధర రూ. 115 నుంచి రూ.130కు పెంచారు. గిరిజన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని, దళారులను నమ్మి మోసపోవద్దని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో యశ్వంత్ కుమార్ రెడి,?డ జీసీసీ డివిజన్ మేనేజర్ రామారావు కోరారు.

## హోర్ముజ్ దాటిన 2 భారత ఎల్పీజీ నౌకలు.. ఫలించిన భారత్ దౌత్యం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు భారత్‌కు చెందిన రెండు ఎల్పీజీ టాంకర్లకు ఇరాన్ అనుమతించింది. దీంతో భారత జెండాలున్న రెండు ఇంధన నౌకలు శనివారంనాడు హోర్ముజ్ జలసంధిని దాటి ఇండియాకు పయనమయ్యాయి. రెండు మూడు గంటల్లోనే హోర్ముజ్ మీదుగా భారత ఇంధన నౌకలకు అనుమతి లభించనున్నట్టు భారత్‌లోని ఇరాన్ రాయబారి చెప్పిన కొద్ది గంటలకే 'శివాలిక్', 'నందాదేవి' నౌకలకు ఆదేశం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇరాన్, ఆ ప్రాంతంలోని ఇతర దేశాల సహకారంతో అత్యంత జాగ్రత్తగా జరిపిన ఆపరేషన్ ఇదని అధికార వర్గాలు తెలిపారు. కొద్దిరోజులుగా ఇండియా, ఇరాన్ నాయకత్వం మధ్య పలు రౌండ్ల చర్చల అనంతరం రెండు నౌకలకు హోర్ముజ్ మీదుగా వెళ్లేందుకు అనుమతి లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. హోర్ముజ్ జలసంధిలో 28 భారతీయ జెండాలతో ఉన్న నౌకలు చిక్కుకుపోవడంతో వాటిని సురక్షితంగా జలసంధి దాటించేందుకు భారత్ కొద్దిరోజులుగా ప్రయత్నాలు సాగిస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చితో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇటీవల నాలుగు రౌండ్లు చర్చలు జరిపారు. ఫిబ్రవరి 28, మార్చి 5, 10, 12 తేదీల్లో ఫోనులో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో ఈనెల 12న ఫోనులో సంభాషించారు. భారత్‌కు బయలుదేరిన శివాలిక్ సుమారు 40,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ లోడ్‌తో ఉండగా, నందాదేవి నౌకలోనూ పెద్దమొత్తంలో గ్యాస్ లోడ్ ఉంది. ఒమన్ నుంచి ఆఫ్రికాకు గ్యాసోలిన్‌తో వెళ్తున్న మరో భారత నౌక జాగ్ ప్రకాష్ సైతం హోర్మూజ్ జలసంధిని దాటేందుకు సిద్ధంగా ఉందని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలోని మర్చంట్, హార్బర్, ఆఫ్‌షోర్ నౌకల్లో సుమారు 23,000 మంది భారతీయ నావికులు పనిచేస్తున్నారు.

## గ్యాస్ కొరతను సృష్టిస్తున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాధవ్



**అమరావతి, పతాకం న్యూస్:** వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందవద్దని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ గ్యాస్ కొరత లేకుండా చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఫోన్ చేసి ప్రస్తుత పరిస్థితులు పై సంభాషించారు. కేంద్ర మంత్రి గ్యాస్ విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో ఇంధన సరఫరాలపై కొంత మేర ప్రభావం పడుతున్నప్పటికీ, అదే పరిస్థితిని సాకుగా చూపిస్తూ కొన్ని గ్యాస్ ఏజెన్సీలు కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులపై అదనపు భారం మోపడం సరైంది కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరాను కావాలనే ఆలస్యం చేయడం, స్టాక్ ఉన్నప్పటికీ లేదని చెప్పడం, అలాగే అదనపు చార్జీలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు ప్రజల నుంచి వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలు సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మాధవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో ప్రారంభమైన టెన్త్ పరీక్షలు



**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో లింగంపల్లి, హైదరాబాద్ లోని పరీక్షా కేంద్రాల వద్ద సందడి నెలకొంది. లింగంపల్లి, చందానగర్, మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు విద్యార్థులతో కిక్కిరిసిపోయాయి. కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. పరీక్షా సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా సిసి కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహిస్తున్నారు.

స్థానిక పోలీసులు కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. పరీక్ష ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 గంటలకు ముగిసింది. అధికారులు నిమిషం నిబంధనను కఠినంగా అమలు చేశారు. ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చిన విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. పలు కేంద్రాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేశాయి. వచ్చే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఎలక్ట్రానిక్ వాచ్‌లు ఫోన్లు తీసుకురాకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. తదుపరి పరీక్ష (సెకండ్ లాంగ్వేజ్) మార్చి 18న జరగనుంది.

## రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** రైలు ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే విప్ బెందాళం అశోక్ తెలిపారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ ఫ్లాట్ ఫారంలపై నూతనంగా ఏర్పాటు చేసిన కోచ్‌ల స్థితిని తెలిపే డిజిటల్ బోర్డులను శు సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం, సోంపేట, బారువ రైల్వే స్టేషన్‌లలో వివిధ రైళ్ల నిలుపుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఖుర్దా రైల్వే డివిజన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరౌళో, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల పురుషోత్తం రెడ్డి, కూటమి నాయకులు జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, రిటైర్డ్ టీటీ లోళ్ల సూర్యనారాయణ, సోంపేట సీఐ బి.మంగరాజు, ఎస్ఐ పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తేనే న్యాయం లభిస్తుంది



**విజయనగరం, పతాకం న్యూస్:** వినియోగదారులు తమకు జరిగిన అన్యాయంపై గళమెత్తినప్పుడే ఆశించిన న్యాయం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నిర్దేశించిన బరువు, కాలపరిమితి, ఎంఆర్‌పీని తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా లేదా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి.అశోక్, డాక్టర్ జగన్మోహన్‌రావు, లీగల్ అడ్వయిజర్ టి.జోగారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు.. అలిపిరి వద్ద బారులు తీరిన వాహనాలు



**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమలకు సాధారణంగానే భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఇక వరుస సెలవులు వస్తే అది మరింతగా పెరుగుతోంది. వారాంతపు సెలవులు కావటంతో తిరుమల దారులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీ ఆలస్యమవుతోంది. ఫలితంగా అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరాయి. టీటీడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహన రద్దీని నియంత్రిస్తున్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్లోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతిని పురస్కరించుకుని అలిపిరి పాదాల మండపం వద్ద నిర్వహించిన వేడుకల్లో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు మెట్లోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కోసం బారులు



**పొందూరు, పతాకం న్యూస్:** వినియోగదారులకు వంట గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. మండల కేంద్రంలోని గ్యాస్ ఏజన్సీ గోడౌన్ వద్ద వందలాది మంది గ్యాస్ వినియోగదారులు సిలిండర్ల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది. రానున్న రోజుల్లో సిలిండర్లు దొరకడం కష్టమంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో వినియోగదారులు గ్యాస్ కోసం పోటీ పడుతున్నారు. గ్యాస్ బుక్ చేసే ఆన్‌లైన్ నెంబరు మూడు రోజులుగా పని చేయకపోవడంతో వినియోగదారుల్లో ఆందోళన పెరిగిపోయింది. సిలిండర్లతో ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు.

## జన జాగృతి సమావేశాలు



**టెక్కలి, పతాకం న్యూస్:** పోర్టు అనుబంధ ఇండస్ట్రియల్ పార్కు కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుందనే ప్రచారంతో టెక్కలి మేజర్‌పంచాయతీ గోపీనాథపురం, చేరివీధి ప్రాంతాల్లో జనజాగృతి సమా వేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ బతుకు తెరువు కోసం ఉమ్మడిగా నిలిచి పోరాడాలని నిర్ణయించారు. ఇప్పటికే పోర్టు రోడ్డు నిర్మాణం కోసం కొంత భూములు త్యాగం చేయాల్సి వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో గండి ఉపేంద్రరెడ్డి, సత్తారు సత్యం, మోదుగువలస గణపతి రావు, వట్టికూళ్ల రామకృష్ణ, సనపల మురళి, వట్టికూళ్ల ఢిల్లేశ్వరరావు, నంబూరు షన్ముఖరావు తదితరులు ఉన్నారు.

## 16న అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ



**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 16న విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరిస్తారు. అమరావతిలో ఏర్పాటవుతున్న పొట్టి శ్రీరాములు స్మారక కేంద్రానికి సంబంధించి కేవలం 5 నెలల్లోనే విగ్రహ ఏర్పాటుతో పాటు మొదటి దశ నిర్మాణం పూర్తి కావటం విశేషం. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని కోరుతూ ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని బావి తరాలకు తెలియ చేసేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అమరావతి రాజధానిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరుతో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మృతివనం నిర్మాణం జరుగుతుంది. పొట్టి శ్రీరాములు 125వ జయంత్యుత్సవాల ముగింపు సందర్భం ఈనెల 16వ పొట్టి శ్రీరాములు విగ్రహా అవిష్కరణ జరగనుంది. తెలుగు రాష్ట్రం కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసినంటిని గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహం రూపుదిద్దుకుంటోంది. కృష్ణా జిల్లా బొమ్మలూరుకు చెందిన కళాకారులు విగ్రహ భాగాలకు ఆకృతినిస్తూ, దశల వారీగా అమరావతికి తరలిస్తున్నారు. రెండంతస్తుల వేదికపై అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. వేదిక, విగ్రహం కలిపి మొత్తం ఎత్తు 110 అడుగులు ఉంటుంది. వేదిక నిర్మిత ప్రాంతం 17 వేల చదరపు అడుగులు ఉంటుంది. గ్రౌండ్ ఫ్లోర్లో 100 మంది కూర్చునేలా మినీ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ ఉంటాయి. మొత్తం బరువు 100 టన్నులు కాగా, విగ్రహాన్ని 30 టన్నుల కంచుతో తయారు చేస్తున్నారు. పీఠంపై విగ్రహాన్ని నిలబెట్టేందుకు లోపల 70 టన్నుల బరువైన ఇనుప గడ్డర్లు వాడుతున్నారు. మొదటి దశలో భాగంగా మార్చి 16 నాటికి రెండంతస్తుల వేదిక, విగ్రహం సిద్ధం చేసి విగ్రహావిష్కరణ చేస్తారు.

## యుద్ధంతో అరటి రైతు కుదేలు



**అనంతపురం, పతాకం న్యూస్:** పశ్చిమ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధంతో అరటి రైతులు కుదేలవుతున్నారు. 20 రోజుల క్రితం ఆశాజనకంగా ఉన్న అరటి ధర ఉన్నఫలంగా పడిపోయింది. కిలో రూ.5కు కూడా కొనే నాథుడు కరువవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అరటి సాగు గణనీయంగా ఉంది. తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. దాదాపు 47 వేల ఎకరాల్లో ఈ ఏడాది అరటి సాగైంది. ఫిబ్రవరిలో కిలో రూ.22 నుంచి రూ.24 వరకు ధర పలికింది. వారం రోజులుగా అరటిపై యుద్ధం నీడలు కమ్ముకోవడంతో ఎగుమతి పూర్తిగా ఆగిపోయింది. కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతదో తోటల్లోనే అరటి కాయలు వాడిపోతున్నాయి. ఎకరా విస్తీర్ణంలో అరటి సాగు, కోత కూలి కలుపుకొని సుమారు రూ.1.40 లక్షల వరకూ ఖర్చవుతోంది. ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే వచ్చే అవకాశముంది. అది కూడా మొదటి పంట అయితేనే ఈ ధర వస్తుంది. పంట కొనుగోలుకు వ్యాపారి వస్తేనే ఇది సాధ్యమవుతుంది. లేదంటే ఎండ తీవ్రతకు నెల రోజుల్లో గెలలు నేలకొరిగే ప్రమాదం ఉంది. రెండు, మూడో ఏడాది పంటను అడిగేవారు కరువయ్యాడు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న బీజేపీ: షర్మిల



**కాకినాడ, పతాకం న్యూస్:** జగ్గంపేట మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి తూట్లు పొడుస్తూ నిర్వీర్యం చేస్తోందని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల విమర్శించారు.ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా తొలుతజగ్గంపేటకు చేరుకుని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని కాట్రావులపల్లి వద్ద నిర్వహించిన రచ్చబండలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు, జగన్, పవన్ బిజెపికి ఊడిగం చేస్తున్నారన్నారు. బిజెపి తీసుకు వచ్చిన కొత్త చట్టం ద్వారా రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు ఉండే పరిస్థితి ఉండదన్నారు. గతంలో ఉపాథి హామీ కేంద్ర నిధులతో నడిచిందని, కొత్త పథకంలో రాష్ట్రం వాటా 40 శాతం పెట్టుకోవాలన్నారు. ఆ విధంగా పెట్టుకునేందుకు రాష్ట్రం ఇప్పటికే అప్పుల్లో ఉందని, ఇక ఉపాధి హామీకి నిధులు అందించే పరిస్థితి ఎక్కడ ఉంటుందన్నారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా లేదని, చిప్ప మాత్రమే ఉందన్నారు. బిజెపిని నిలదీసే దమ్ము పార్లమెంట్లో ప్రశ్నించే పరిస్థితి జగన్, చంద్రబాబుకు లేదన్నారు. వైఎస్ఆర్ సంక్షేమ పాలన రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారిలోకి రావాలన్నారు. కేంద్ర మాజీ మంత్రి ఎంఎం.పల్లంరాజు, పిసిసి సభ్యులు సత్యానందం, ఎఐసిసి సభ్యులు మల్లిపూడి రాంబాబు, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రభాకర్, పులివెందుల ఇన్‌ఛార్జి శివ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కదిరిలో గ్యాస్ కష్టాలు



**కదిరి, పతాకం న్యూస్:** ప్రభుత్వాలు 'పొగ రహిత' సమాజం కోసం ప్రతి ఇంటికీ గ్యాస్ సిలిండర్‌ను చేర్చాయి కానీ, ఇప్పుడు అదే గ్యాస్ కోసం సామాన్యుడు రోడ్లపై గంటల తరబడి నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. కదిరి పట్టణంలో గత కొన్ని రోజులుగా గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో గ్యాస్ అవసరం పెరగడంతో కదిరిలో కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఉదయం 6 గంటల నుండే వృద్ధులు, మహిళలు గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కడుతున్నారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గతంలో భారత్ గ్యాస్‌కు సంబంధించి రెండు ఏజెన్సీలు ఉండగా, ప్రస్తుతం 'స్వర్ణ ఏజెన్సీ' ఒక్కటే కొనసాగుతుండటంతో వినియోగదారుల తాకిడి పెరిగింది. కమర్షియల్ సిలిండర్ల ధరకు భయపడి హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో డొమెస్టిక్ (గృహ వినియోగ) సిలిండర్లను యథేచ్ఛగా వాడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.5 కి.మీ పరిధిలో డెలివరీ ఛార్జీలు వసూలు చేయకూడదనే నిబంధన ఉన్నా, ఆటో ఖర్చులు మరియు చిల్లర పేరుతో ఒక్కో సిలిండర్‌పై రూ. 70 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారిని వివరణ కోరగా, జిల్లాలో గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. "వినియోగదారులు ఏజెన్సీల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. బుక్ చేసిన వెంటనే ఇంటికి సరఫరా చేస్తాం. అయితే, నిబంధనల ప్రకారం 45 రోజులకు ఒకసారి మాత్రమే సిలిండర్ పొందే వీలుంటుంది" అని ఆయన పేర్కొన్నారు. అధికారులు కొరత లేదని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో డెలివరీ బారుల తీరు మరియు ఏజెన్సీల నిర్వహణ లోపం వల్ల సామాన్యుడికి గ్యాస్ కష్టాలు తప్పడం లేదు.

# చెరువుల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు?



**విజయనగరం, పతాకం న్యూస్:** జిల్లాలో ఎక్కడికక్కడే మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ఓ పక్క నదీపరివాహక ప్రాంతాల్లో ఇసుకను తవ్వుకుపోతున్నారు. మరోపక్క చెరువుల్లో మట్టిని తవ్వకొని తరలించేస్తున్నారు. ఇంకోపక్క గ్రావెల్‌నూ వదలడం లేదు. వేటికీ ప్రభుత్వం నుంచి అనుమతులు పొందడం లేదు. సంబంధిత అధికారులకు అనాధికారికంగా మామూళ్లు ముట్టజెప్పడం ద్వారా అక్రమంగా తవ్వకు పోతున్నారు. ప్రకృతి వనరులను అమ్మేసుకుంటున్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయాన్ని జేబులో వేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న మైనింగ్ అధికారులు ఇటువైపు చూడడం లేదు. మట్టి తవ్వకాలతో చెరువుల స్వరూపం మారు తుండడంతో వాటికి అడ్డుకట్టవేయాల్సిన జలవనరుల శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవడం లేదు. మట్టితో రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్లను చూసైనా దృష్టిసారించడం లేదు. ఇదంతా చూస్తున్న స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమకేంటి సంబంధమన్న విధంగా రెవెన్యూ శాఖ వ్యవహరిస్తోంది. స్థానికుల నుంచి ఫిర్యాదు వచ్చినప్పుడు గ్రామ రెవెన్యూ అధికారులను పంపించి తవ్వకాలను ఆపిస్తున్నారు. ఉదయం పూట ఆపితే సాయంత్రానికి, సాయంత్రం ఆపితే తెల్లారేసరికి తిరిగి చెరువుల్లో పొక్లయినర్‌లతో తవ్వకాలు మొదలైపో తున్నాయి. చెరువుల్లో నుంచి రోడ్లపైకి, రోడ్లపైనుంచి చెరువుల్లోకి ట్రాక్టర్లు రాకపోకలు సాగించేస్తున్నాయి. వాటిపట్ల రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వేసవి కాలం మొదలైంది. చెరువులన్నీ ఎండు తున్నాయి. ఇదే అదునుగా ఇటుక బట్టీలు, రియల్ ఎస్టేట్‌కు చెందిన యజమానులు ఈ చెరువులపై కన్నేశారు. గ్రామ పెద్దలను, అధికారులను మచ్చిక చేసుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి ఎంతోకొంత సొమ్ము అందిస్తామని నమ్మబలుకు తున్నారు. వీరికి మట్టిని తవ్వే ఎక్సకవేటర్ల యజమానులు, మట్టిని తరలించే ట్రాక్టర్ల యజమానులు తోడయ్యారు. వీరంతా కలిసి సిండికేట్‌గా ఏర్పడి మట్టిని తవ్వుకొనేందుకు అనధికారికంగా అనుమతులు పొందుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు సహకరిస్తున్నారు. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

అధికారులకు స్థానికుల నుంచి ఫిర్యాదు వచ్చినప్పుడు క్షేత్రస్థాయికి సిబ్బందిని పంపిస్తున్నారు. ట్రాక్టర్లు, ఎక్సకవేటర్లను అక్కడ నుంచి పంపించేస్తున్నారు. అంతకు మించి ఎటువంటి చర్యలు ఉండడం లేదు. కొంత మంది అధికారులు ఫిర్యాదు ఇచ్చిన వారిపైకి మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిని ఉసుగొల్పుతున్నారు. వారితో భయపెట్టేలా చేస్తున్నారు. తిరిగి మట్టిని తవ్వుకొనేందుకు వీలుగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మట్టి తవ్వకం దారులు చెలరేగిపోతున్నారు. చెరువుల్లో పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తవ్వేస్తున్నారు. ఈ సొమ్మును ఎక్సకవేటర్, ట్రాక్టర్ యజమానులు వాటాలు వేసుకుంటున్నారు. జిల్లాలో వున్న ట్రాక్టర్లు, పొక్లెయినర్‌లలో అత్యధిక శాతం మట్టి కంకర తవ్వకాలకు వినియోగిస్తున్నారు. నిబంధన ప్రకారం చెరువుల్లో మట్టిని తవ్వడం లేదు. ఎక్కడ పొక్లయినర్ పెట్టేందుకు అనుకూలంగా ఉంటే అక్కడ గుంతలు పెట్టేస్తున్నారు. చాలా చెరువుల నుంచి విద్యుత్ సరఫరాకు లైన్లు ఉన్నాయి. విద్యుత్ స్తంభాలకు ఆనుకుని తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్లు తిరిగేందుకు, పొక్లయినర్ తిప్పేందుకు ఏ రకం చెట్లు అడ్డంగా ఉన్నా తొలగించేస్తున్నారు. వీరు పెడుతున్న గుంతలతో చెరువంతా ఎగుడు, దిగుడుగా మారుతోంది. ఇలాయితే మదుముల వరకు సాగునీరు రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంతల్లో నీరుంతా వుండిపోతుందంటున్నారు. మట్టితవ్వే సమయంలో యజమానులకు ఈ విషయం చెప్పినా పట్టించుకోవడం లేదు. దీనికితోడు చెరువుల్లో నీరున్న సమయంలో దిగిన పశువులను బయటకు తోలుకొచ్చే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. గుంతలున్నాయని తెలియక స్నానానికి వెళ్లినవారు ప్రమాదాల బారిన పడిన ఘటనలు జిల్లాలో కోకొల్లలు. చెరువుల్లో మట్టిని తీసుకొనేందుకు అనుమతులు పొందాలి. వ్యవసాయ అభివృద్ధికి మాత్రమే అనుమతులు ఇస్తారు. ఇది కూడా నిర్ణీత రుసుం చెల్లించిన యజమానులకే. నిబంధనల ప్రకారం జలవనరుల శాఖ ఇచ్చిన సూచన ప్రకారం తవ్వకాలు జరగాలి. అలా జరిగితే సాగునీటి ప్రవాహానికి ఇబ్బంది ఉండదు. గుంతల్లో పూడిక చేరే అవకాశం ఉండదు. పశువులు, మానవాళికీ ప్రమాదాలకు అస్కారం ఉండదు. ఎవరి అనుమతులు లేకుండ దొంగచాటుగా చెరువుల్లో తవ్వకాలు జరుగుతుండడంతో ముప్పు పొంచి ఉంది. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే కొనసాగితే పర్యావరణానికి నష్టం తప్పదని ఎస్.కోటకు చెందిన పర్యావరణ వేత్త బొబ్బిలి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

# అటవీ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యం చేరుకునేనా?

**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** అటవీ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యాన్ని సాధించేందుకు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) తీవ్రంగా శ్రమిస్తోంది. మరో రెండు వారాల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో లక్ష్యాన్ని చేరుకునేందుకు అటవీ ఉత్పత్తుల కొనుగోలును ముమ్మరం చేసింది. అయితే, చింతపండు వంటి అటవీ ఫలాలకు సంబంధించి జీసీసీ ప్రకటించిన మద్దతు ధరకంటే ప్రైవేట్ వ్యాపారులు చెల్లిస్తున్న ధరే ఎక్కువగా ఉంటుంది. దీంతో గిరిజనులు తమ పంటలను ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. అయితే, ఆ వ్యాపారులు తూకంలో మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 2024-25 ఆర్థికసంవత్సరంలో అటవీ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యం రూ.25 లక్షలుగా నిర్దేశించారు. గిరిజన సంఘాల డిమాండ్, అ?ధికారుల ప్రతిపాదనల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కొనుగోలు లక్ష్యం రూ.67లక్షలుగా నిర్దేశించారు. ఈ మేరకు పాతపట్నం గిరిజన సహకార సంఘం మందస మండలంలోని బసవసాయి, మెళియాపుట్టి మండలంలోని నేలబొంతు, అర్చనాపురంతో పాటు పాతపట్నం, బైదలాపురం తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజనుల నుంచి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. కొండచీపురు మొదటి రకం రూ.45, రెండోరకం రూ.40, మూడో రకం రూ.35, కేజీ కుంకుడు కాయలు రూ.35, కిలో నరమామిడి రూ.18, కేజీ నల్ల జీడిపిక్కలు రూ.35, కిలో చింతపండు రూ.36కు జీసీసీ కొనుగోలు చేస్తుంది. మొత్తం కొనుగోలు లక్ష్యం రూ.67లక్షలు అయితే ఇప్పటి వరకు రూ.40లక్షల వరకే చేరుకున్నారు. మరో రెండు వారాల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో కొనుగోలు లక్ష్యం చేరుకోవడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈనెలాఖరులోగా లక్ష్యాన్ని పూర్తిచేస్తామని జీసీసీ మేనేజర్ చెబుతున్నారు. ఈ ఏడాది చింతపండు దిగుబడి తక్కువగా ఉంది. దీంతో



ప్రైవేటు వ్యాపారులు అధిక ధర చెల్లించి గిరిజనుల నుంచి చింతపండును కొనుగోలు చేస్తున్నారు. కిలో చింతపండుకు జీసీసీ రూ.36 చెల్లిస్తుండగా, ప్రైవేట్ వ్యాపారులు మాత్రం రూ.60 చెల్లిస్తున్నారు. దీంతో గిరిజనులు వారికే పంటను విక్రయిస్తుండడంతో అధికారులు ఖంగుతింటున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు తూకంలో మోసాలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

## ఖర్గ్ ఐలాండ్‌పై దాడి... అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

**ఇరాన్::** ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి నేపథ్యంలో, ఇరాన్ అగ్రరాజ్యానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఈ దాడిని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. దీనికి ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో సంబంధం ఉన్న చమురు కంపెనీలపై దాడులు తప్పవని తెలిపింది. చమురు కంపెనీల మౌలిక సదుపాయాలను బూడిద కుప్పలుగా మారుస్తామని ప్రకటించింది. ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడిని ధ్రువీకరించిన ఇరాన్, చమురు మౌలిక సదుపాయాలకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడిపై ఇరాన్ సాయుధ దళాల కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో స్పందించారు.



తమ చమురు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న మౌలిక సదుపాయాలను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. ఖర్గ్ ఐలాండ్... చమురుకు సంబంధించి ఇరాన్‌కు వ్యూహాత్మక హబ్. ఇరాన్ నుంచి ఎగుమతి అయ్యే దాదాపు 90 శాతం చమురు ఇక్కడే ప్రాసెస్ అవుతుంది. ఇలాంటి స్థావరంపై యూఎస్ సెంట్రల్ కమాండ్ తన ఆదేశాల మేరకు దాడి చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇక్కడి ముడి చమురు సదుపాయాల జోలికి మాత్రం వెళ్లలేదని, కేవలం సైనిక స్థావరాలనే దెబ్బతీశామని చెప్పారు. హోర్ముజ్ జలసంధి వద్ద నౌకలను అడ్డుకుంటే చమురు సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.18 లక్షలను సమకూర్చిన గ్రామస్థులు



**భీమవరం, పతాకం న్యూస్:** మండలంలోని దేగాపురం యనమదుర్రు శివారు పంచాయతీ నుంచి కొమరాడ వరకు సీసీ రోడ్డు వేయడానికి రెండు గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి రూ.18 లక్షలు సహకారం అందించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఏ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. ఎంఎల్ఏ కార్యాలయంలో గ్రామస్థులు అందించిన రూ.18 లక్షలను కాంట్రాక్టర్ కు ఎంఎల్ఏ అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని, అన్ని గ్రామాలకు సీసీ రోడ్లే ముఖ్యమని భావించడంతో ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు సహకారం అందించారన్నారు. ఈ 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని, గ్రామస్తులు, రైతులు అందించిన సహకారం అద్వితీయమని వారిని ఎంఎల్ఏ అభినందించారు. అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సర్పంచి, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడితే చర్యలు

**కొమరాడ, పతాకం న్యూస్:** ఉపాధి హామీ ఉద్యోగులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డ్వామా పీడీ కె.రామచంద్రరావు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. 2024 -25 ఏడాదికి సంబంధించి మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులు, పెన్షన్లపై గత కొద్దిరోజులుగా గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందం సభ్యులు ప్రజా వేదికలో వివరాలు వెల్లడించారు. మండలంలోని 31 గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి పంచాయతీ వారిగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు జరిగిన అవకతవకలను వివరించారు. అత్యధికంగా మస్తర్లలో వేతనదారుల సంతకాలు సక్రమంగా లేవని అధికారుల దృష్టిలో పెట్టారు. కొన్ని ప్రదేశాల్లో పనులు జరిగినప్పటికీ అక్కడ పని మాత్రం కనిపించడం లేదని తెలిపారు. అలాగే గ్రామాల్లో పెన్షన్లకు సంబంధించి సామాజిక బృందం సభ్యులు విచారణ చేపట్టారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**చిత్తూరు, పతాకం న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కత్తెరపల్లెలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమం సరస్వతీ పూజ, ఓంకార జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కీలక దశ అని పేర్కొంటూ మంచి ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గీత, దీప తమ సొంత నిధులతో విద్యార్థులందరికీ పరీక్షా సామగ్రిగా ప్యాడ్, జామెంట్రీ బాక్స్ అందజేశారు. అలాగే సర్దార్ స్కేల్, పెన్సిల్, ఎరేజర్ షార్ప్నర్ వంటి పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉమాపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ముగ్గురు అరెస్ట్.. 70 డ్రోన్లు సీజ్

**హైదరాబాద్, పతాకం న్యూస్:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెద్ద సంఖ్యలో డ్రోన్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సింగపూర్ నుంచి అక్రమంగా తరలిస్తున్న దాదాపు 70 డ్రోన్లను శనివారం సీజ్ చేశారు. రెండు వేర్వేరు విమానాల్లో వీటిని తరలిస్తున్న ముగ్గురు ప్రయాణికులను గుర్తించిన అధికారులు.. వెంటనే వారిని అరెస్టు చేశారు. పట్టుబడిన ఈ డ్రోన్ల విలువ సుమారు 50 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంత పెద్ద మొత్తంలో డ్రోన్లను ఎందుకు తీసుకువస్తున్నారు ? దీని వెనుక ఎవరి హస్తం ఉందనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం తీవ్రతరమవుతోన్న వేళ ... అక్కడి గగనతలాన్ని మూసివేయడంతో శంషాబాద్ ఎయిర్ పోర్టుపై తీవ్ర ప్రభావం పడింది. భద్రతా కారణాల దృష్ట్యా హైదరాబాద్ నుంచి పలు అంతర్జాతీయ దేశాలకు వెళ్లాల్సిన విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. శనివారం ఒక్కరోజే మొత్తం 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో విదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఎయిర్ పోర్టులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## నమ్మకాన్ని వమ్ముచేసిన ప్రభుత్వం



**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని గ్రామాల్లో సమస్యలను తెలుసుకునేందుకు రాజధాని అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆరురోజులపాటు నిర్వహించే పాదయాత్రను ఉండవల్లి సెంటర్‌లో వేదిక కన్వీనర్ అయిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభకు సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులివ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల మీదే ఆధారపడి నిర్మాణం చేస్తామని చెప్పడంపై విమర్శలు చేశారు. రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సమస్యలను ప్రస్తావించడంతోపాటు రాజధానికి భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన కూలీల, వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. స్థానిక విద్యార్థులకు విద్యావకాశాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలను నెలకొల్పాలని, స్థానికులకు ఉపాధి కల్పించాలని, రాజధాని నిర్మాణ పనుల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్లో ప్రారంభమైన పాదయాత్ర జామాయిల్‌తోట, బాపనయ్య నగర్, దళితవాడ, అమరారెడ్డి కాలనీ, రెడ్ల రామాలయం, సుందరయ్య చౌక్, పెనుమాక, ప్రాంతంలో సాగింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యలపై పాదయాత్ర బృందానికి వినతులివ్వడంతోపాటు తమ గోడును వెళ్లబోసుకున్నారు. 40 ఏళ్ల నుండి నివాసం ఉంటున్న తమకు ఇళ్ల పట్టాలు రాలేదని, ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉండాల్సి వస్తోందని చెప్పారు. రోడ్లు, వీధిలైట్ల సదుపాయామూ లేనికారణంగా చీకట్లో పాములు, విష కీటకాలతో సావాసం చేయాల్సి వస్తోందని వాపోయారు. ఎన్నికలప్పుడు హామీలిస్తున్నా అనంతరం పట్టించుకోవడం లేదన్నారు. లోకేశ్‌ను గెలిపిస్తే తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశించినా మార్పేమీ లేదని చెప్పారు. వీటిపై నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, 21న సిఆర్‌డిఏ కార్యాలయం వద్ద నిర్వహించే కార్యక్రమానికి అర్జీలతో తరలిరావాలని పిలుపునిచ్చారు.వేదిక నాయకులు వై.నేతాజి, పాశం రామారావు, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాగడానికి గుక్కెడు నీటి కోసం రాజధాని ప్రాంతమైన పెనుమాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇక్కడి నుండి మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం ఇక్కడివారిపట్ల వారికున్న ప్రాధాన్యం ఏమిటో అర్థమవుతోందని విమర్శించారు.

# మీ శరీరంలో తరచూ వాపులు కన్పిస్తున్నాయా?

మీ శరీరంలో తరచూ వాపులు కనిపిస్తున్నాయా..? అయితే జాగ్రత్త.. అది కిడ్నీ సమస్య కావచ్చు.. సాధారణంగా శరీరంలో ఎక్కడైనా వాపు వస్తే దానిని కొందరు అంతగా పట్టించుకోరు. చిన్న సమస్యగా దానిని భావిస్తారు. నిలబడి ఉండడం, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం లేదా అలసట వల్ల వచ్చిందని అనుకుంటారు. కానీ కొన్ని భాగాల్లో తరచూ లేదా నిరంతరంగా వాపు కనిపిస్తే అస్సలు తేలికగా తీసుకోకూడదు. మీ శరీరంలో తరచూ వాపులు కనిపిస్తున్నాయా..? అయితే జాగ్రత్త.. అది కిడ్నీ సమస్య కావచ్చు.. సాధారణంగా శరీరంలో ఎక్కడైనా వాపు వస్తే దానిని కొందరు అంతగా పట్టించుకోరు. చిన్న సమస్యగా దానిని భావిస్తారు. నిలబడి ఉండడం, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం లేదా అలసట వల్ల వచ్చిందని అనుకుంటారు. కానీ కొన్ని భాగాల్లో తరచూ లేదా నిరంతరంగా వాపు కనిపిస్తే అస్సలు తేలికగా తీసుకోకూడదు. ఇది అంతర్గత ఆరోగ్య సమస్యను సూచిస్తుందని భావించాలి. ఇలా వాపు ద్వారా సమస్యలను తెలియజేసే వాటిల్లో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి కూడా ఒకటి. కిడ్నీలు సరిగ్గా పని చేయకపోవడం వల్ల శరీరంలో ఉన్న అదనపు ద్రవాలు, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లవు. దీంతో శరీరంలో ద్రవం పేరుకుపోయి వాపు కనిపిస్తుంది. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం ద్వారా త్వరగా చికిత్స తీసుకునే వీలు ఉంటుంది. సాధారణంగా ఆరోగ్యకరమైన కిడ్నీలు రక్తంలో ఉన్న వ్యర్థాలు, అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. కానీ కిడ్నీల పనితీరు తగ్గితే శరీరంలోని కొన్ని భాగాల్లో ద్రవం చేరుతుంది. ఈ పరిస్థితిని వైద్యపరంగా ఎడిమా అంటారు. ఈ సమస్య సాధారణంగా నెమ్మదిగా ప్రారంభమై కాలక్రమేణా పెరుగుతుంది. దీంతో పాటు కిడ్నీ వ్యాధి వల్ల మూత్రం ద్వారా ప్రోటీన్ బయటకు పోతుంది.



రక్తంలో ప్రోటీన్ తగ్గితే కూడా వాపు మరింతగా పెరుగుతుంది. ముఖ్యంగా ఉదయం సమయంలో కళ్ల చుట్టూ వాపు లేదా కళ్లు ఉబ్బినట్టుగా కనిపిస్తే అది కొన్ని సందర్భాల్లో కిడ్నీ సమస్యకు సంకేతం కావచ్చు. కిడ్నీ దెబ్బతినడంతో మూత్రంలో ప్రోటీన్ లీక్ అవుతుంది. దీంతో ద్రవ సమతుల్యత మారి కంటి పైపొరల వంటి సున్నితమైన కణజాలాల్లో ద్రవం చేరుతుంది. దీంతో విశ్రాంతి తీసుకున్నప్పటికీ కళ్ల చుట్టూ వాపు అలాగే కనిపించవచ్చు. అలాగే కిడ్నీ పనితీరు తగ్గినప్పుడు అదనపు ద్రవం పాదాలు, మడమల వద్ద ఎక్కువగా చేరుతుంది. ఇది గురుత్వాకర్షణ కారణంగా శరీరంలోని దిగువ భాగాల్లో నిల్వ అవుతుంది. దీనివల్ల షూస్ గట్టిగా అనిపించడం, సాక్స్ గుర్తులు పడటం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అదే విధంగా ద్రవాలు నిల్వ ఉండడం వల్ల చేతులు, వేళ్లల్లో కూడా వాపు వస్తుంది. దీంతో ఉంగరాలు అకస్మాత్తుగా గట్టిగా అనిపించడం, వేళ్లు ఉబ్బినట్టుగా కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వాపు ఎక్కువగా ఉదయం లేదా ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారం తిన్న తర్వాత గమనించవచ్చు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో ద్రవం పొత్తికడుపులో కూడా చేరవచ్చు. దీంతో పొట్ట ఉబ్బినట్టు కనిపించడం లేదా పొట్టలో అసౌకర్యంగా ఉండడం జరుగుతుంది. ఈ పరిస్థితిని అస్సైటిస్ అంటారు. ఇది తీవ్రమైన కిడ్నీ సమస్యలతో పాటు శరీరంలోని ద్రవ సమతుల్యతను ప్రభావితం చేసే ఇతర వ్యాధులతో కూడా సంబంధం ఉండవచ్చు. కిడ్నీ సమస్యలతో బాధపడే వారిలో వాపుతో పాటు ఇతర సమస్యలు కూడా కనిపిస్తాయి. అలసట, మూత్రం పరిమాణం తగ్గడం, నురుగుతో కూడిన మాత్రం రావడం, వాంతులు, మలబద్ధకం, కండరాల తిమ్మిర్లు, దురద వంటి ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి.

హై బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ కిడ్నీ వ్యాధికి ప్రధాన ప్రమాద కారకాలని వైద్యులు చెబుతున్నారు. ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవవు. కానీ మూత్రపిండాలకు సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవడం వల్ల సమస్యను ముందుగా గుర్తించే వీలు ఉంటుంది. దీంతో చికిత్స కూడా సులభతరం అవుతుంది. అయితే వాపు తరచూ రావడం, వాపు రోజురోజుకూ పెరగడం, అలసట, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# దుమ్మా కొట్టే సర్కారీ డాక్టర్ల 'ఆట'కట్టు

## సర్కారీ డాక్టర్ల 'ఆట'కట్టు..



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** ఆక్వా రంగానికి ఏదో ఒక రూపంలో ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. కొన్నాళ్ల కిందట అమెరికాలో ట్రంప్ సుంకాల కారణంగా ఆక్వా రంగం ప్రమాదంలో పడింది. దీనిపై అమెరికా సుప్రీంకోర్టు ఆదేశాలతో సుంకాలు రద్దయ్యాయి. దీంతో అమెరికాకు ఆక్వా ఎగుమతులు ఊపందుకోగా.. ఇప్పుడు పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణంతో మరోసారి ఇబ్బంది ఎదురైంది. గల్ఫ్ దేశాల మీదుగా జల రవాణా నిలిచిపోవడంతో విశాఖ పోర్టులో సీఫుడ్స్ ఉండిపోయాయి. మరికొన్ని మార్గమధ్యంలో కంటైనర్లలో నిలిచిపోయాయి. ఆ ప్రభావం జిల్లాలో ఆక్వారంగంపై పడుతోందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రొయ్యతోపాటు ఇతర సముద్రపు ఉత్పత్తుల కొనుగోలు తగ్గడంతో తమకు నష్టాలు తప్పడం లేదని వాపోతున్నారు.

జిల్లాలో 11 తీర మండలాల్లో 4 వేల హెక్టార్లలో ఆక్వా సాగవుతోంది. 1500 మంది చేపల చెరువులు నిర్వహిస్తున్నారు. వాటిలో 10 వేల మంది వరకూ పని చేస్తున్నారు. ఏడాదికి రూ.200 కోట్ల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. రణస్థలం, ఎచ్చెర్ల, గార, సంతబొమ్మాళి, సోంపేట, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, పోలాకి మండలాల్లో ఆక్వాలో భాగంగా చేపల చెరువులు సాగు చేస్తున్నారు. ఎక్కువగా అమెరికా, ఇతర విదేశాలకు ఇక్కడి నుంచే రొయ్యలను వ్యాపారులు కొనుగోలు చేసి ఎగుమతి చేస్తుంటారు. అమెరికాలో రొయ్యలపై 3 నుంచి 4 శాతం సుంకం మాత్రమే విధించేవారు. కాగా కొన్నాళ్ల కిందట అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 శాతానికి సుంకాలు పెంచడంతో ఎగుమతులపై ప్రభావం చూపాయి. జిల్లాలో చేపల ధర కూడా తగ్గింది. కొన్నాళ్ల తర్వాత అక్కడి కోర్టు ఆదేశాలతో సుంకాలు రద్దయ్యాయి. దీంతో ఎగుమతులు ఊపందుకున్నాయి. కానీ ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య యుద్ధం జరగడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. గతంలో అమెరికాతోపాటు యూరప్‌కు నేరుగా ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి చేసేవారు. కానీ దుబాయ్, ఖతార్‌లో అత్యాధునిక వసతులతో పోర్టులు నిర్మించడంతో యూరప్ దేశాలతోపాటు అమెరికా.. ఆ పోర్టుల మీదుగా దిగుమతి చేసుకుంటున్నాయి. కానీ ప్రస్తుతం ఇరాన్ సమీపంలో హర్మోజ్ జలసంధి వద్ద రాకపోకల నిలిపివేతతో అన్నిరకాల ఉత్పత్తుల రవాణా నిలిచిపోవడంతో తమకు మళ్లీ కష్టాలు తప్పడం లేదని ఆక్వా నిర్వాహకులు వాపోతున్నారు. గత నెల మొదటి వారంలో రొయ్యల ధర పెరిగింది. యూరప్ దేశాలకు ఎగమతులు ప్రారంభమయ్యాయి. అంతకుముందు సాగులో యాంటీబయోటిక్స్ వినియోగించడంతో మన రొయ్యిని యూరోపియన్ దేశాలు నిషేధించాయి. ఈ నేపథ్యంలో సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అథారిటీ(ఎంపెడా) రొయ్యల సాగులో యాంటీ బయోటిక్స్ వినియోగించవద్దని రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. దీంతో యాంటీ బయోటిక్స్ లేకుండా రొయ్యల సాగు చేపట్టారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో యూరోపియన్ దేశాలు మన రొయ్యను కొనుగోలు చేయడం ప్రారంభించాయి. ప్రధానంగా 60 నుంచి 70 కౌంటు రొయ్యలు బాగానే అమ్ముడయ్యాయి. అప్పటివరకూ 100 కౌంట్ ధర రూ.230 వరకూ ఉండగా.. గత నెల మొదటి వారంలో రూ.270కు పెరిగింది. టన్నుకు రూ.4 లక్షల వరకూ ఆదాయం సమకూరేది. ఇప్పుడు ఎగుమతి నిలిచిపోవడం, రవాణా స్తంభించడంతో భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. దేశీయంగా మార్కెట్, గిట్టుబాటు కల్పిస్తే తప్ప ఆక్వాకు సంక్షోభాలు విడిచే అవకాశం లేదని పేర్కొంటున్నారు. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకచర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ప్రయాణికులపై ఫ్యూయల్ ఛార్జ్ భారం.. ఇండిగో నిర్ణయం




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం అన్ని రంగాలపై పడింది. పశ్చిమాసియా ఉద్రికతల కారణంగా విమాన ఇంధన ధరలు భారీగా పెరగడంతో ప్రయాణికులపై ఆ భారం పడుతోంది. ఇప్పటికే విమాన ఛార్జీలు పెరగగా, తాజాగా ఫ్యూయల్ ఛార్జీ పేరిట కొత్త ఛార్జీలను వసూలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎయిరిండియా టిక్కెట్ ధరలపై సర్‌ఛార్జ్ వేస్తోంది. తాజాగా ఇండిగో ఫ్యూయల్ ఛార్జ్ వసూలు చేయాలని నిర్ణయించింది. ఇండిగో విమానయాన సంస్థ ఫ్యూయల్ సర్‌ఛార్జ్ పేరిట ఒక్కో టిక్కెట్‌పై రూ.425 నుంచి రూ.2,300 వరకు వసూలు చేయనుంది. రేపటి నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఫ్యూయల్ ఛార్జ్ వసూలు విషయానికి వస్తే, దేశీయ ప్రయాణ టిక్కెట్లపై రూ.425, మధ్యప్రాచ్యం వెళ్లే విమాన టిక్కెట్‌పై రూ.900, ఆగ్నేయాసియా, చైనా, పశ్చిమాసియాకు వెళ్లే విమానాల టిక్కెట్‌పై రూ.1,800, యూరప్ వెళ్లే విమానాల్లో ఒక్కో టిక్కెట్‌పై రూ.2,300 చొప్పున ఫ్యూయల్ ఛార్జీని ఇండిగో వసూలు చేయనుంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయాల్లో 40 శాతం వరకు ఇంధనం వాటా ఉంటుంది. ఇప్పుడు అంతర్జాతీయంగా ఏటీఎఫ్ ధరలు పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులపై కొంత భారం మోపాల్సి వచ్చిందని ఇండిగో విమానయాన సంస్థ తన ప్రకటనలో తెలిపింది.

## పుతిన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**న్యూయార్క్:** ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు సహకరిస్తూ ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ఫాక్స్ న్యూస్ రేడియో ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా నుంచి ఇరాన్‌కు కొంతమేర మద్దతు అందుతోందని అనుమానం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మారుతున్న సమీకరణాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. "రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్‌కు మేము సాయం చేస్తున్నామని పుతిన్ భావిస్తున్నారు. దానికి ప్రతిగా ఆయన ఇరాన్‌కు సాయం చేస్తూ ఉండవచ్చు" అని అన్నారు. ప్రపంచ శక్తుల మధ్య ఇదొక సాధారణ ధోరణిగా మారిందని, తాము ఒక పక్షానికి సాయం చేస్తే చైనా లేదా రష్యా మరో పక్షానికి మద్దతు ఇస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.




## హాకీ ప్రపంచకప్ క్వాలిఫయర్స్.. ఫైనల్లో భారత మహిళల జట్టు




హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ 2026 టోర్నమెంట్‌లో భారత మహిళల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి హాకీ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇటలీపై 1-0 తేడాతో భారత్ విజయం సాధించింది. ఈ గెలుపుతో టైటిల్ పోరుకు అర్హత సాధించిన భారత్, ఫైనల్లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. మ్యాచ్ ఆరంభం నుంచి ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. తొలి క్వార్టర్‌లో రెండు జట్లు గోల్స్ కోసం ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. రెండో క్వార్టర్‌లో భారత్ ఒకింత ఆధిపత్యం ప్రదర్శించి పలు పెనాల్టీ కార్నర్‌లు సంపాదించింది. అయితే, ఇటలీ గోల్‌కీపర్ లూసియా ఇనెస్ వాటిని సమర్థంగా అడ్డుకుంది. మ్యాచ్‌లో ప్రతిష్ఠంభన వీడటానికి చాలా సమయం పట్టింది. ఆట 40వ నిమిషంలో భారత్‌కు లభించిన పెనాల్టీ కార్నర్‌ను మనీషా చౌహాన్ అద్భుతంగా గోల్‌గా మలిచింది. ఆమె కొట్టిన పవర్‌ఫుల్ డ్రాగ్‌ఫ్లిక్ ఇటలీ డిఫెన్స్‌ను ఛేదించుకుని నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఏకైక గోల్‌తో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. చివరి నిమిషాల్లో స్కోరు సమం చేసేందుకు ఇటలీ తీవ్రంగా ప్రయత్నించింది. 59వ నిమిషంలో వారికి పెనాల్టీ కార్నర్ లభించినా, భారత రక్షణ గోడను వారు ఛేదించలేకపోయారు. దీంతో భారత్ విజయం ఖాయమైంది. ఫైనల్లో భారత్, ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

# ఈడెన్ గార్డెన్స్ అద్భుతానికి 25 ఏళ్లు..

## ఆనాటి భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకున్న లక్ష్మణ్




భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన ఈడెన్ గార్డెన్స్ అద్భుతానికి నేటితో 25 ఏళ్లు పూర్తయ్యాయి. 2001లో ఆస్ట్రేలియాపై ఫాలో ఆన్ ఆడుతూ టీమిండియా సాధించిన ఈ చారిత్రక విజయం టెస్టు క్రికెట్ చరిత్రలోనే గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఆ విజయంలో కీలకపాత్ర పోషించిన మాజీ బ్యాటర్, ప్రస్తుత బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు. 2001 మార్చి 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నాలుగో రోజు ఆట ప్రారంభమయ్యే సమయానికి భారత్ ఓటమి అంచున ఉంది. తొలి టెస్టులో ఘోర పరాజయం పాలైన టీమిండియా, రెండో టెస్టులో ఫాలో ఆన్ ఆడుతోంది. నాలుగో రోజు ఉదయం భారత్ స్కోరు 254/4. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 20 పరుగులు వెనుకబడే ఉంది. చేతిలో ఆరు వికెట్లు మాత్రమే ఉండటంతో ఆసీస్ విజయం లాంఛనమేనని అందరూ భావించారు.

అయితే, ఓవర్‌నైట్ స్కోరు 109 పరుగులతో క్రీజులో ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ అసాధారణమైన పోరాటాన్ని ప్రదర్శించాడు. అతనితో పాటు రాహుల్ ద్రవిడ్ కూడా అద్భుతంగా నిలిచాడు. ఈ ఇద్దరూ కలిసి ఆసీస్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ భారత స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. లక్ష్మణ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడి టెస్ట్ క్రికెట్ గతిని మార్చేశాడు. ఈ చారిత్రక భాగస్వామ్యంపై లక్ష్మణ్ 'ఎక్స్' వేదికగా స్పందించాడు. "25 ఏళ్ల క్రితం ఈడెన్ గార్డెన్స్‌లో నేను, రాహుల్ పంచుకున్న భాగస్వామ్యం ఎప్పటికీ ప్రత్యేకం. ఓటమి ఖాయమనుకున్న దశలో మేం నమ్మకం, సహనం, పట్టుదలను ఎంచుకున్నాం. ఆ భాగస్వామ్యం కేవలం పరుగుల గురించి మాత్రమే కాదు, ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకం, టీమ్‌వర్క్, ప్రతి సెషన్ కోసం పోరాడటం గురించి. రాహుల్‌తో కలిసి ఆ ప్రయాణంలో పాలుపంచుకున్నందుకు గర్వంగా ఉంది. క్రికెట్‌లో పునరాగమనాలు ఎప్పుడైనా సాధ్యమేనని గుర్తుచేసిన టెస్టు అది" అని ద్రవిడ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేస్తూ లక్ష్మణ్ పేర్కొన్నాడు. ఆ చారిత్రక ఇన్నింగ్స్‌లో లక్ష్మణ్ 281 పరుగుల వద్ద ఔటయ్యాడు. అప్పటికి ఇదే ఓ భారత బ్యాటర్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు. మరోవైపు ద్రవిడ్ 180 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. భారత్ తమ రెండో ఇన్నింగ్స్‌ను 657/7 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 212 పరుగులకే కుప్పకూలింది. హర్భజన్ సింగ్ ఆరు వికెట్లతో చెలరేగి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.




# పిల్లల్ని కనడంపై వరలక్ష్మి శరత్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు



నటి వరలక్ష్మి శరత్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. జనాభా నియంత్రణకు, ఆర్థిక స్థోమతను పిల్లలను కనడానికి ముడిపెడుతూ ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "మన దేశంలో సెక్స్ గురించి ఎవరూ మాట్లాడరు కానీ, జనాభాలో మాత్రం మనం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. పిల్లలను ఒక ఫ్యాక్టరీలా కనేస్తున్నారు, ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని బాధపడతారు. కనే ముందే సరైన ప్లాన్ ఉండాలి కదా" అని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ఒక బిడ్డను పెంచి, చదివించడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, అందుకే ఇంకొకరిని పోషించే స్థోమత ఉన్నప్పుడే పిల్లలను కనాలని ఆమె సూచించారు.

చాలామంది తమ పిల్లల చదువుల కోసం లేదా ఆర్థిక సాయం కోసం తన దగ్గరకు వస్తుంటారని చెప్పిన వరలక్ష్మి... "ఆ పిల్లలకు నేనేమైనా జన్మనిచ్చానా? మీ తప్పులకు నేను ఎందుకు బాధ్యత వహించాలి?" అని ప్రశ్నించారు. ఈ విషయంలో ఆమెకు ప్రియమణి, మంచు లక్ష్మి కూడా మద్దతుగా నిలిచారు.

మద్దతుగా: "ఆమె చెప్పింది కఠినమైన నిజం. బాధ్యత లేకుండా పిల్లలను కని వారిని ఇబ్బందుల్లోకి నెట్టడం కంటే, ప్లానింగ్ ఉండటం మంచిది" అని కొందరు నెటిజన్లు ఆమెను సమర్థిస్తున్నారు.

వ్యతిరేకంగా: "డబ్బు ఉన్న వారే పిల్లలను కనాలనడం అహంకారం. 40 ఏళ్లలో సెటిల్ అయ్యాక పిల్లలు పుడతారన్న గ్యారెంటీ ఏంటి?" అని కొందరు ప్రశ్నిస్తున్నారు. పేదవారికి పిల్లలను కనే హక్కు లేదా అంటూ ఆమె వ్యాఖ్యలను మరికొందరు తప్పుబడుతున్నారు.

# రణవీర్ తో కలిసి నటించడం నా డ్రీమ్: భూమి పెడ్నేకర్




బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టారు. రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్' చూసిన తర్వాత ఆ సినిమా మేకింగ్‌కు తాను ఫిదా అయ్యానని, దర్శకుడు ఆదిత్య ధర్, రణ్‌వీర్ సింగ్‌లతో కలిసి పనిచేయడం తన కల అని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా మితిమీరిన మాస్ ఎలిమెంట్స్ ఉండే చిత్రాలు చూస్తే తనకు నిద్ర వస్తుందని, కానీ 'ధురంధర్' మాత్రం తనను కట్టిపడేసిందని భూమి నిజాయతీగా చెప్పారు.

సినిమా కలెక్షన్ల ధోరణిపై కూడా భూమి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలో 'ఓపెనింగ్ వీకెండ్' కలెక్షన్ల ఆధారంగానే సినిమా ఫలితాన్ని నిర్ణయించేస్తున్నారని, దీనివల్ల కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు థియేటర్లలో నిలబడలేకపోతున్నాయని ఆమె విశ్లేషించారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు నెమ్మదిగా ప్రేక్షకాదరణ పొందుతాయని, కానీ శుక్రవారం నాటి అంకెలను చూసి జడ్జిమెంట్ ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఆమె ఇమ్రాన్ ఖాన్ చాలా కాలం తర్వాత తిరిగి వెండితెరపైకి వస్తున్న 'అధూరే హమ్ అధూరే తుమ్' చిత్రంలో నటిస్తున్నారు.




# 'రాకాస' నుంచి 'పదే పదే' సాంగ్ విడుదల



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల నిర్మాణంలో వస్తున్న మరో ఆసక్తికర చిత్రం 'రాకాస'. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సంగీత్ శోభన్, నయన్ సారిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి తాజాగా 'పదే పదే' అంటూ సాగే ఓ అందమైన మెలోడీ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పాట శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

పదే పదే ప్రాణం నిన్నే కోరగా, కలే నిజం కాదా నిన్ను చేరగా– అంటూ సాగే ఈ పాట, ఒక అమ్మాయి తన మనసులోని ప్రేమను వ్యక్తపరిచే సందర్భాన్ని ఆవిష్కరించింది. కిట్టు విస్సాప్రగడ అందించిన సాహిత్యం ఎంతో భావయుక్తంగా ఉంది. అనుదీప్ దేవ్ స్వరపరిచిన బాణీకి సింధూజ శ్రీనివాసన్ గాత్రం ప్రాణం పోసింది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, గ్రామీణ వాతావరణంలోని విజువల్స్ మనసును తాకేలా ఉన్నాయి. ఇది ఒక వన్ సైడ్ లవ్ స్టోరీ అనే భావనను కలిగిస్తోంది.

ఇప్పటికే విడుదలైన 'రాకాస' గ్లింప్స్, టీజర్ ప్రేక్షకుల్లో సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ఇప్పుడు ఈ మెలోడీ సాంగ్ ఆ అంచనాలను మరింత పెంచుతోంది. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం అవార్డులు, రివార్డులు అందుకొని మంచి పేరు తెచ్చుకుంది. ఆ విజయం తర్వాత వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది.

ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. సరిగమ సంస్థ ఈ మూవీ ఆడియో హక్కులను సొంతం చేసుకుంది. ఏప్రిల్ 3న ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్, కెనడాలో ప్రత్యంగిరా సినిమాస్ భారీ ఎత్తున విడుదల చేయనున్నాయి.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**